# సిఎం రేవంత్‌ను హిట్లర్‌తో కవిత పోల్చడం తగదు

## ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రైతులకు రుణమాఫీ చేశారని, 70వేల మంది యుతకు ఉద్యోగకల్పన చేశారని, ఫ్యూచర్ సిటీ, మూసీ ప్రక్షాళన చేయబోతున్నారని అలాంటి రేవంత్‌రెడ్డిని హిట్లర్ అంటూ కవిత సంబోధించడం ఆమె స్థాయికి తగదని భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ కవిత కొత్త పార్టీ బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బయటకువచ్చి పెడితే ప్రజామోదం లభిం చేందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ పెట్టినందుకు కల్వకుంట్ల కవితకు ధన్యవాదాలు తెలిపారు. అమ్మగా జేబులు చూసి కాదు కడుపు చూసి పాలిస్తానని అంటున్నారనీ, బిఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు జేబులు చూసి పరిపాలించారని కవిత ఒప్పుకొంటున్నారని వివరించారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో గతంలో టిఆర్ఎస్ పుట్టిందకి కానీ అదే పేరుతో తెలంగాణను దోపిడీ చేశారని విమర్శించారు. అధికారంలో ఉండగా పదేళ్లు కవిత మౌనంగా ఉన్నారనీ దోచుకొన్న సొత్తు పంచుకునే వాటాల్లో తేడాలు వచ్చి కవిత బయటకు వచ్చారని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారనీ ఆయన ఆరోపించారు. కవిత ఇప్పుడు బయటకు వచ్చి సిఎం, సిఎం అని నినాదాలు చేయించుకుంటున్నారనీ, సిఎం రేవంత్‌రెడ్డిని కర్కోటకుడు, హిట్లర్ అంటే కవితకు మార్కులు పడవని హితవు చెప్పారు. రేవంత్ రెడ్డి రుణమాఫీ, ఫ్యూచర్ సిటీ, ఉద్యోగాలు, మూసీ ప్రక్షాళన చేస్తున్నందుకు కర్కోటకుడు అయ్యారా? అని ప్రశ్నించారు. కవిత పార్టీ పెట్టుకోవచ్చు, పోరాటం చేయవచ్చు, ప్రజల్లోకి వెళ్లవచ్చు కానీ తెలంగాణను దోచుకోవడానికే కవిత సిఎం కావాలని అంటున్నారా అని ప్రజల్లో తలెత్తిన అనుమానాలకు సమాధానం ముందుగా చెప్పాలని ఆయనకోరారు. కవిత నిర్మాణాత్మక రాజకీయాలు చేస్తే స్వాగతిస్తాము కవిత రాజకీయ జీవితం తెల్ల కాగితం కాదనీ ఆయన అభిప్రాయపడ్డారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఎంపిగా, ఎమ్మెల్సీగా పని చేశారనీ కొత్తగా కవిత తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారనీ ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే కవిత బయటకు వచ్చి పార్టీ పెట్టి ఉంటే ప్రజల్లో మంచి ఆదరణ వచ్చేది ప్రజలు ఇప్పుడు మిమ్మల్ని నమ్మరని చెప్పారు.

# ఆర్టీసీపై బిఆర్ఎస్ మొసలి కన్నీరు

## ప్రభుత్వ విప్ వేముల వీరేశం విమర్శ

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఆర్టీసిని నిర్లక్ష్యం చేసి ఇప్పుడు కార్మికుల హక్కుల విషయంలో మొసలి కన్నీరు పెడుతోందని ప్రభుత్వ విప్ వేముల వీరేశం ఆరోపించారు. సిఎల్‌పి కార్యాలయంలో విలేఖరులతో శనివారం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కార్మికుల పక్షపాతి కావడంతో ఆయన వారి డిమాండ్లను సానుభూతితో పరిష్కరించారని ఇది ప్రజా ప్రభుత్వమనీ మరోసారి రుజువు చేయబడిందనీ అన్నారు.. ఆర్టీసీ కార్మికుల పట్ల బిఆర్ఎస్ బిజెపి వాళ్ళు శనీశ్వరులనీ దుయ్యబట్టారు. కార్మికుల సమస్యలపైన మా ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందనీ డిప్యూటీ సిఎం, మంత్రులు, కార్మిక సంఘాల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మరణం బాధాకరమనీ ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందనీ అన్నారు. మా ముఖ్యమంత్రి మానవీయ కోణంతో ఆలోచిస్తారు కనుకనే కార్మికులకు అండగా ఉంటామనే గొప్ప సందేశాన్ని వారి డిమాండ్లను ఒప్పుకొని సిఎం ఇచ్చారనీ వివరించారు. ఆర్టీసీ కార్మికులను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేయాలని కొందరు చూశారనీ అన్నారు. గతం లో ఆర్‌టిసి యూనియన్ కె గౌరవ అధ్యక్షుడు గా పనిచేసిన వాళ్ళు కార్మికులను తప్పుదోవ పట్టించాలని ప్రయత్నించారనీ చెప్పారు. గతం లో ఆర్‌టిసి కార్మికులు సమ్మె చేస్తే పట్టించు కొని వాళ్లు ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. ఆర్టీసి కార్మికులపై మాట్లాడే హక్కు బిఆర్ఎస్‌కు లేదని మానకొండూరు ఎంఎల్ఎ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంచి మనసు కలిగిన వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆర్టీసీ కార్మికుల కు అండగా ఉన్నందుకు ధన్యవాదాలు తెలిపారు.



ఫీజుల బకాయిలపై జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి కృష్ణయ్య

# మంత్రుల క్యాంపు కార్యాలయాలను ముట్టడిస్తాం: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** ప్రభుత్వం వారం రోజుల్లో విద్యార్థుల ఫీజుల బకాయిలను చెల్లించకపోతే రాష్ట్రంలో ఎక్కడికక్కడ మంత్రులు, ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాల ముట్టడికి పిలుపునిస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. శని వారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఫీజుల బకాయిలు రాక విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, సమస్య లు పరిష్కారం కాక ఉద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అయినా ప్రభుత్వం ఏమాత్రం పట్టనట్లుగా వ్యవహరిస్తోందన్నారు. కళాశాల యాజ మాన్యం ఫీజులు కట్టాలని ఒత్తిడి తేవడంతో శ్రీఇందు ఇంజినీరింగ్ కళాశాల బిటెక్ విద్యార్థి ప్రణీత్ అవమాన భారాన్ని భరించలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడని, సమ స్యలు పరిష్కారం కాకపోవడంతో ఆర్టీసీ డ్రైవర్ శంకర్‌గౌడ్ పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని, నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెరలో రజక కుటుంబంపై అగ్రకులాల వారు దాడిచేసి పసిపాప మరణానికి కారణమైనా ఇప్పటివరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ సం ఘాల నేతలు నీల వెంకటేష్, జి. అనంతయ్య. సి.రాజేందర్, మోడీ రాందేవ్, వర ప్రసాద్, కృష్ణయాదవ్. భీమరాజు, జి. అంజి, సతీష్, బలరామ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాక్‌లాగ్, కారుణ్య నియామకాలకు ప్రాధాన్యత

## ఎస్సీ, ఎస్టీ ప్యానెల్ ఛైర్మన్ వెంకటయ్య సమీక్ష

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** ప్రత్యేక నియామక డ్రైవ్ ద్వారా త్వరితగతిన భర్తీ చేయాల్సిన బ్యాక్‌లాగ్ ఖాళీలతో పాటు, పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను ప్రాధాన్యతా ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. రిజర్వ్ మహిళలకు రిజర్వ్ చేయబడిన పోస్టులతో సహా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు రిజర్వ్ చేయబడిన పోస్టుల మంజూరు, భర్తీ చేసిన, ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను సమర్పించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి సంబంధించి హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవుట్‌సోర్స్ సిబ్బందికి జీతాలు సకాలంలో చెల్లించాలన్నారు. ఈఎస్ఐ, ఈపీఎఫ్ బకాయిలను క్లియర్ చేయాలని, పారిశుధ్య కార్మికులకు బీమా కవరేజీ కల్పించాలని చెప్పారు.

ఎస్సీ. ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి (ఎస్‌డీఎఫ్) కింద పనులను ఎలాంటి జాప్యం లేకుండా చూడాలన్నారు. ఇదే సమయంలో వాటికి సంబంధించిన నిధుల మళ్లింపు లేకుండా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. 60 ఏళ్ల పైబడిన పారిశుధ్య కార్మికుల స్థానంలో అర్హులైన కుటుంబ సభ్యులను నియమించాలని, ప్రజారోగ్య కార్యకర్తలకు ఆయుష్మాన్ భారత్ కార్డులు జారీ చేయాలని పేర్కొన్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ కమిటీలను ఏర్పాటు చేసి పర్యవేక్షణ యంత్రాంగాలను బలోపేతం చేయాలని వెంకటయ్య సూచించారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీ ్మనారాయణ, జిల్లా శంకర్, రేణికుంట ప్రవీణ్ పాల్గొన్నారు.

### రాజీవ్ అభయ హస్తం పేరుతో

# బిసి అభ్యర్థులకు ఉచిత సివిల్స్ కోచింగ్

## 40 రోజుల సంకల్ప సాధన దీక్ష పేరిట ప్రత్యేక శిక్షణ

## బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** రాజీవ్ అభయ హస్తం పేరుతో సివిల్స్ రాస్తున్న వారికి ఆర్థిక సహకారం అందించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం నుండి సరైన శిక్షణ పొంది అత్యధికంగా సివిల్స్ ర్యాంకులు సాధించాలని బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ అభ్యర్థులకు సూచించారు. శనివారం మినిస్టర్ క్వార్టర్స్‌లో బీసీ స్టడీ సర్కిల్ రూపొందించిన థీమ్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆలోచన మేరకు రాజీవ్ అభయ హస్తం పేరుతో సివిల్స్ రాస్తున్న వారికి ఆర్థిక సహకారమే అందించడమే కాకుండా రాష్ట్రం నుండి సరైన శిక్షణ పొంది అత్యధికంగా సివిల్స్ ర్యాంకులు సాధించాలన్నారు. బీసీ స్టడీ సర్కిల్‌లో 100 మందికి పైగా మే 24న జరిగే సివిల్స్ ప్రిలిమినరీపరీక్షలు రాసే వారి ప్రత్యేక తరగతులు నిర్వహించడంతో పాటు మోటివేషనల్ థీమ్ సాంగ్‌ను రిలీజ్ చేసినట్లు తెలిపారు. బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ మామిడి హరికృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులను ప్రోత్సహించడానికి బీసీ స్టడీ సర్కిల్ థీమ్ సాంగ్ రూపొందించడం జరిగిందన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న యువత ఆత్మస్థైర్యంతో సాధించాలని లక్ష ్యంతో ముందుకు సాగాలన్నారు.

ఉన్నత విద్యావంతులైన యువత ప్రజలకు సేవ చేయడానికి ప్రభుత్వో ద్యోగం ఒక చక్కని అవకాశమని, అలాంటి ప్రభుత్వ ఉద్యోగాలలో సివిల్ సర్వీసెస్, గ్రూప్ పరీక్షలు, బ్యాంకింగ్, రైల్వే, ఉపాధ్యాయులు వంటి ఉద్యోగాలకి సంబంధించిన పోటీ పరీక్షల కోచింగ్ కోసం తెలంగాణ ప్రజా ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తూ అభ్యర్థులకు శిక్షణను అంది స్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు, ఐఎఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ లాంటి అఖిల భారత ఉద్యోగాలను అత్యధిక సంఖ్యలో తెలంగాణా యువత విజయం సాధించాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంద న్నారు.

బీసీ స్టడీ సర్కిల్ అభ్యర్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తుందని, సివిల్స్–2025 కోసం 40 రోజుల "సంకల్ప సాధన దీక్ష" పేరిట ప్రత్యేక శిక్షణ, మోడల్ టెస్ట్ నిర్వహణ ద్వారా అభ్యర్థులను సన్నద్ధం చేస్తుందని మంత్రి వెల్లడించారు. మే 24న జరిగే సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలకు హాజరవుతున్న వారు ఆత్మ స్థైర్యంతో బాగా చదవి, మేధో శక్తిలో తెలంగాణ యువత జయ కేతనం ఎగురవేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# సివిల్స్‌కు తెలంగాణ నుంచి ఎంపికైన పది మంది అభ్యర్థులకు డిజిపి సన్మానం



సివిల్ సర్వీస్ పరీక్షల్లో తెలంగాణ నుంచి ఎంపికైన పది మంది అభ్యర్థులకు జరిగిన సన్మానంలో పాల్గొన్న డిజిపి శివధర్‌రెడ్డి. చిత్రంలో శాంతి భద్రతల డిజి మహేష్‌భగవత్ తదితరులు

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** ఇటీవల వెలువడిన సివిల్స్ సర్వీస్ తుది ఫలితాల్లో తెలంగాణ నుంచి ఎంపికైన 10 మంది అభ్యర్థులను డిజిపి శివధర్ రెడ్డి సన్మానించారు. మాసాబ్ ట్యాంక్‌లోని పోలీసు ఆఫీసర్స్ మెస్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో వీరిని సన్మానించిన డిజిపి మాట్లాడుతూ విజేతలను అభినం దించారు. 33 యేళ్ల క్రితం తాను సివిల్స్‌కు ఎంపికైన సమయంలో వున్న పరిస్థితులు, ఇప్పటి పరిస్థితులు వేరుగా ఉన్నాయని డిజిపి తెలిపారు. ప్రస్తుతం అభ్యర్థుల సంఖ్య విపరీతంగా పెరిగిపోయిందని, ఇదే సమయంలో పోటీ అత్యంత కఠినంగా మారిందని ఆయన అన్నారు. తీవ్రమైన పోటీ వున్నా కూడా విజయం సాధించిన రాష్ట్ర అభ్యర్థులను డిజిపి అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత పదవులను అలంకరించనున్న అభ్యర్థులు దేశానికి మంచి సేవ చేయాలని కోరారు. సివిల్స్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న యువతకు శాంతి భద్రతల డిజి మహేష్‌భగవత్ అందిస్తున్న సేవలను డిజిపి కొనియాడారు. ఒవైపు పనిఒత్తిడి వున్నా సివిల్స్‌కు సన్నద్ధమయ్యే వారికి ఆయన అందిస్తున్న సూచనలు, సల హాలు వేల మందికి ప్రయోజనం కలిగిం చిందని డిజిపి తెలిపారు. శాంతిభద్రతల డిజి మహేష్‌భగవత్ మాట్లాడుతూ సివిల్స్‌తో పాటు వివిధ కేంద్ర ప్రభుత్వ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు తాను నిరంతరం సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. తనతోపాటు శైలేంద్రకులకర్ణి, అగర్వాల్ వంటి అధికారులు టీం మెం టర్లుగా వుండి అభ్యర్థులకు వాట్సాప్ గ్రూపులు, జూం మీటింగ్‌ల ద్వారా అవసరమైన సూచనలు, స లహాలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ ఏడాది తమ బృందం మార్గదర్శకంలో తెలంగాణ నుంచి 15 మంది సివిల్స్‌కు ఎంపిక కావడం సంతోషంగా ఉందని తెలిపారు. సివిల్స్‌కు ఎంపికైన అభ్యర్థులు అనంతరం జరిగిన కార్యక్రమంలో తమ అనుభవాలను పంచుకు న్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ విభాగం ఎస్‌పి రమణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల మనోగతానికి అనుగుణంగా పరిష్కారం

## ప్రభుత్వానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని అభినందనలు

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** మూడు రోజులపాటు సమ్మె చేసిన ఆర్‌టీసీ కార్మికుల సమ్మెపై స్పందించి పదేళ్లలో విచ్ఛిన్నమైన ఆర్‌టీసీని, కార్మికుల మనోగతానికి అనుగుణంగా పరిష్కరించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు శనివారం ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. కార్మికుల డిమాండ్లను పరిష్కరించడంలో ప్రత్యేక చొరవ చూపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, అలాగే కార్మిక సంఘాలతో ప్రత్యక్షంగా చర్చలు జరిపిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. తన వంతు పాత్ర నిర్వర్తించిన రాజ్యసభసభ్యుడు వేం నరేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఆర్‌టీసీలో గత ప్రభుత్వం యూనియన్లు లేకుండా చేయడం దుర్మార్గమైన చర్యని, కార్మికులు వారి సమస్యలు చెప్పుకోకుండా యూనియన్లను రద్దు చేశారని, దానిని ప్రస్తుత ప్రభుత్వం సరిదిద్దడం హర్షనీయమన్నారు. విలీనం విషయంలో గత ప్రభుత్వం సాచివేత ధోరణితో వ్యవహరించి కాలయాపన చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం విలీనంపై అధికారులు కార్మిక సంఘాలతో కమిటీ వేసి ప్రక్రియ ప్రారంభించడం అభినందనీయ మన్నారు. గత ప్రభుత్వం కార్మిక సంఘాలను అప్రజాస్వామికంగా రద్దు చేశారని, ఆ చర్యను సరిదిద్ది కార్మికుల కోరికకు అను గుణంగా తిరిగి యూనియన్లను కలిగి ఉండే హక్కు కల్పిం చడంతో కార్మికులకు స్వేచ్ఛ స్వాతంత్రం వచ్చి నట్లు ఉందన్నారు. వారి సమిష్టి ప్రజాస్వామిక పోరాటానికి విజయం లభించిందన్నారు. ప్రభు త్వం కష్టకాలంలో ఉన్నప్పటికీ 11 శాతం పిఆర్ సీని అమలు చేయడం మంచి పరిణామమన్నారు. భవిష్యత్తులో కార్మికులు వారి సమస్యల పరిష్కారం కోసం సమ్మెకు వెళితే... ప్రభుత్వం ఆర్టీసీ యాజమాన్యం బెదిరింపు, అణిచివేత ధోరణితో కాకుండా సామరస్య పూర్వకంగా పరిష్కరిస్తే శంకర్‌గౌడ్ ఆత్మహత్య వంటి ఘటనలు జరగవని కూనంనేని అన్నారు. కార్మికులు కూడా పట్టింపులకు పోకుండా పట్టు విడుపులతో సమస్య పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. సమ్మెలో క్రియాశీలకంగా వ్యవహరించిన నర్సంపేట డిపో ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి దురదృష్టకరమని ఆయన కుటుంబానికి తీరని శోకం మిగిల్చారని సాంబశివరావు అన్నారు. ఆయన ఆత్మహత్యకు పాల్పడకుండా ఉంటే బాగుండేదని, చర్చలు సఫలమైనందుకు ఆయన ఎంతో సంతోషపడే వారని అన్నారు. శంకర్‌గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాల అండదండలతో ఆదుకోవాలని సాంబశివరావు కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఆర్‌టీసీ ఉద్యోగుల నిజమైన సమస్యలను పరిష్కరించినందుకు అభినందనలు తెలిపారు సీపీఐ జాతీయ నాయకులు డాక్టర్ కె నారాయణ, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులు, కార్మికులు ఐక్యంగా ధైర్యంగా పోరాడి ఈ విజయాన్ని సాధించారన్నారు. ఈ పోరాటంలో త్యాగం చేసిన డ్రైవర్ దివంగత శంకర్ గౌడ్‌కి ఘన నివాళులర్పిస్తున్నట్టు తెలిపారు. ఆర్‌టీసీ కార్మికుల ఐక్య పోరాటం చివరకు తన లక్ష్యాన్ని సాధించిందన్నారు.

# టీచర్ల బదలీలు, పదోన్నతులు జూలైలో నిర్వహించాలి

## విద్యాశాఖ కార్యదర్శికి ఉపాధ్యాయ జెఎసిల విజ్ఞప్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు మే నెలలో బదలీలకు అవకాశం కల్పించిన నేపథ్యంలో ఉపాధ్యాయుల బదలీలలు, పదోన్నతులను జులైలో నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాల జేఏసీలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. టిటిజేఏసీ ఛైర్మన్ పుల్గం దామోదర్ రెడ్డి, యుఎస్‌పిసి ఛైర్మన్ చావ రవి, జాక్టో ఛైర్మన్ జి సదానందంగౌడ్ శనివారం విద్యాశాఖ కార్యదర్శికి వినతిపత్రం సమర్పించ డానికి సచివాలయానికి వెళ్లగా.. విద్యాశాఖ కార్యదర్శికి లేకపోవడంతో జాయింట్ సెక్రటరీ పుల్లారావుకి వినతిపత్రం సమర్పించినట్టు జేఏసీల నేతలు తెలిపారు. ఉపాధ్యాయులకి సంబంధించిన పదోన్నతులు, బదిలీలను జూలైలో నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాల జేఏసీలు డిమాండ్ చేశాయి..ఆర్థిక శాఖ జారీ చేసిన ఉత్తర్వులు 38 ప్రకారం బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయడం జరిగిందని, అందువల్ల ఉపాధ్యాయుల బదలీలను పరిగణనలోకి తీసుకొని ఆర్థిక శాఖ ఉత్తర్వులలోని పారా నెం. 11 ప్రకారం సెన్సస్ విధుల్లో ఉన్న సిబ్బందికి బదలీలు చేయరాదని పేర్కొన్నారు. ప్రస్తుతం సుమారు 80 శాతం మంది ఉపాధ్యాయులు సెన్సస్ విధుల్లో పాల్గొంటున్నారని, ఈ విధుల్లో మొదటి దశ పనులు జూన్ 9 నాటికి పూర్తవుతున్న నేపథ్యంలో, ఆ తరువాత జూలై మాసంలో బదలీలు నిర్వహించుట సాధ్యమవుతుందన్నారు. జులై నాటికి టెట్ ఫలితాలు కూడా విడుదలయ్యే అవకాశముంది కాబట్టి జులై 31 వరకు కట్ ఆఫ్ తేదీగా నిర్ణయించి బదలీలు, పదోన్నతులు నిర్వహించాలని కోరారు. జులైలో బదలీలు, పదోన్నతులు నిర్వహిస్తే ఉపాధ్యాయులందరికీ న్యాయం జరుగుతుందన్నారు. జూలై 7 నాటికి రాష్ట్రంలోని కొంతమంది ఉపాధ్యాయులు కనీసం 2 సంవత్సరాల సేవను పూర్తి చేసుకుంటారని, అలాగే జూలై 14 నాటికి మరికొంతమంది 8 సంవత్సరాల సేవను పూర్తి చేసుకుంటారన్నారు. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని, ఉపాధ్యాయుల క్యాడర్ వారీ బదలీలలు, పదోన్నతులను జూలై మాసంలో నిర్వహించాలని జేఏసీల నేతలు తెలిపారు.

# ఆరు రాష్ట్రాల్లో 38 కొత్త క్యాంపస్‌లతో 'నారాయణ' భారీ విస్తరణ

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** 6 రాష్ట్రాల్లో 38 కొత్త క్యాంపస్‌లతో దేశవ్యాప్తంగా నారాయణ విద్యాసంస్థలు భారీ విస్తరణకు ప్లాన్ చేసింది. ప్రముఖ విద్యాసంస్థ నారాయణ విద్యాసంస్థలు తమ 47 ఏళ్ల విద్యా ప్రస్థానంలో మరో కీలక మైలురాయిని చేరుకున్నాయి. 2026-27 విద్యా సంవత్సరానికిగాను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో మొత్తం 38 కొత్త క్యాంపస్‌లను ప్రారంభిస్తున్నట్లు సంస్థ ప్రకటిం చింది. నాణ్యమైన విద్యను విద్యార్థులకు మరింత చేరువ చేయాలనే లక్ష ్యంతో ఈ భారీ విస్తరణ చేపట్టినట్లు సంస్థ వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యధికంగా 15 కొత్త క్యాంపస్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో 11 పాఠశాలలు, 4 జూని యర్ కళాశాలలు ఉన్నాయి. తిరుపతి, విశాఖ పట్నం, విజయవాడ, రాజమండ్రి, గుంటూరు నగరాల్లో ఇవి ప్రారంభం కానున్నాయి. దీంతో ఏపీలో నారాయణ క్యాంపస్‌ల మొత్తం సంఖ్య 407కు చేరుకుంది. తెలంగాణలో 10 కొత్త క్యాంపస్‌లను వాటిల్లో 5 పాఠశాలలు, 5 జూనియర్ కళాశాలలు ప్రారంభిస్తున్నారు. హైదరాబాద్‌తో పాటు నిజామాబాద్, సంగారెడ్డిలలో వీటినిఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రంలో మొత్తం క్యాంపస్ల సంఖ్య 244కు చేరింది. మహారాష్ట్ర రాష్ట్రంలో ముంబై రీజియన్‌తో పాటు ధారాశివ్లో కలిపి 5 కొత్త క్యాంపస్లను (2 పాఠశాలలు, 3 కోచింగ్ సెంటర్లు) ఏర్పాటు చేశారు. గుజరాత్ రాష్ట్రంలో రాజకోట్, సూరత్, వడోదరలలో 3 కొత్త పాఠశాలలను ప్రారంభించడంతో అక్కడ మొత్తం క్యాంపస్ల సంఖ్య 3కి చేరింది. తమిళనాడు రాష్ట్రంలో ఈరోడ్, మధురై, చెన్నైలలో 3 కొత్త పాఠశాలలను ప్రారంభించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఇండోర్, గుణలలో 2 కొత్త పాఠశాలలను ఏర్పాటు చేశారు. ఈ విస్తరణలో 26 పాఠశాలలు, 9 జూనియర్ కళాశాలలు 3 కోచింగ్ సెంటర్లు ఉన్నాయి. దీంతో భారతదేశవ్యాప్తంగా నారాయణ విద్యాసంస్థల మొత్తం క్యాంపస్ల సంఖ్య 952కు చేరుకుంది. ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల ప్రెసిడెంట్ పునీత్ కొత్తప ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశం లోని ప్రతి జిల్లాలో ఒక నారాయణ క్యాంపస్‌ను ఏర్పాటు చేయాలన్నదే తమ లక్ష ్యమన్నారు. విద్యార్థుల ఎదుగుదలలో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల పాత్ర ఎంతో కీలకమని నారాయణ భావిస్తోందన్నారు. నాణ్యమైన విద్యను ప్రతి ఒక్కరికి చేరువ చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కొత్త క్యాంపస్ ఆ లక్ష్యానికి ఒక అడుగు దగ్గరగా తీసుకెళ్తుందన్నారు. విద్యార్థుల కలలను నిజం చేయడమే నారాయణ లక్ష ్యమని పేర్కొన్నారు. అధునాతన డిజిటల్ లెర్నింగ్, పర్సనలైజ్డ్ మెంటరింగ్, సంపూర్ణ వికాసంతో కూడిన విద్యా విధానాన్ని అందించేందుకు నారాయణ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. అందుకే ప్రతి ప్రాంతంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను చేరువ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల కలలను సాకారం చేయడమే నారాయణ విద్యాసంస్థల ధ్యేయమని పేర్కొన్నారు.



# పిసిసి చీఫ్‌తో ప్రోటోకాల్ ఛైర్మన్ హార్కర వేణుగోపాల్ భేటీ

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** టిపిసిసి ప్రోటోకాల్ ఛైర్మన్ హార్కర వేణుగోపాల్ రావు(రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు) ఆధ్వర్యంలో ప్రోటోకాల్ విభాగ సభ్యులు టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. టిపిసిసి ప్రోటోకాల్ విభాగాన్ని పునర్వ్యవస్థీకరించినందుకు ఆయనకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మహేష్‌కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ టిపిసిసి ప్రోటోకాల్ విభాగాన్ని పునర్వ్యవస్థీకరించి మరింత బలోపేతం చేశామని పార్టీ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా నిర్వహించబడటానికి ఉపయోగపడుతోందని చెప్పారు. ప్రోటోకాల్ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్తగా నియమించబడిన ప్రోటోకాల్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. వారిని లాంఛనంగా సన్మానించారు. వారుకూడా టిపిసిసి చీఫ్‌ను సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు.

# ఎక్స్‌లెన్స్ అవార్డ్స్ కోసం ఎంట్రీల ఆహ్వానం

## ప్రకటించిన ఛాంబర్ ఆఫ్ కామర్స్

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** ఎక్స్‌లెన్స్ అవార్డ్స్ 2026ను ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ప్రకటించింది. దీనికి సంబంధించి 21 విభాగాలలో ఎంట్రీలను ఆహ్వానించింది. ఈ అవార్డుల కోసం దరఖాస్తులను సమర్పించడానికి చివరి తేదీగా మే 10ని నిర్ణయించింది. ఈ అవార్డులు పెద్ద పరిశ్రమలు, ఎంఎస్ఎంఈల కోసం పారిశ్రామిక సర్వతోముఖ పనితీరులో శ్రేష్ఠత, వ్యవసాయ ఆధారిత పరిశ్రమ, ఎగుమతి పనితీరు, సీఎస్ఆర్, ఏరోస్పేస్ డిఫెన్స్, ఫార్మా, పెద్ద పరిశ్రమల కోసం ఈఎస్జీ పనితీరు, పర్యాటక ప్రోత్సా హం, ఆతిథ్యం వంటి అనేక రంగాలను కవర్ చేస్తాయని శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. కేంద్రీకృత కేటగిరీలలో మార్కెటింగ్ ఆవిష్కరణలో శ్రేష్ఠత, ఉత్పత్తి ఆవిష్కరణ, ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణ, పెద్దపరిశ్రమల ద్వారా పరిశోధన అభివృద్ధి, స్టార్టప్‌లు, డిజిటల్ పరివర్తన ఉన్నాయి.



# మే 5లోగా అసెంబ్లీ యూనిట్లలో శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయండి

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** బిజెపి పార్టీని సంస్థాగతంగా బలోపేతంకు మే 5లోగా అసెంబ్లీయూనిట్లలో శిక్షణ కార్యక్రమాలు పూర్తిచేయాలని మే 1న జిల్లా స్థాయి శిక్షణ సమావేశాలు ఏర్పాటు చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు ఆదేశించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు అధ్యక్షతన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్2026లో భాగంగా శనివారం జిల్లాల ప్రశిక్షణ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బిజెఎల్‌పి నాయకుడు మహేశ్వర్ రెడ్డి , ఎంపి ధర్మపురి అర్వింద్ , ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, బిజెపి కర్ణాటక మరియు తమిళనాడు రాష్ట్రాల సహ ఇంచార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి , రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ పార్టీ జిల్లా అధ్యక్షులు, ప్రభారీలు, ఇతర ముఖ్య నాయకులు, రాష్ట్ర పదాధికారులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎన్. గౌతంరావు వివరిస్తూ సంస్థాగత బలోపేతంలో భాగంగా దేశవ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా పూర్తయిందని, ప్రస్తుతం పార్టీ శిక్షణ కార్యక్రమాలపై దృష్టి సారించిందని తెలిపారు. తెలంగాణలో ఇప్పటికే మండల స్థాయి శిక్షణ కార్యక్రమాలు 98 పూర్తయ్యాయని, ఈ సమావేశంలో వాటిపై సమగ్ర సమీక్ష నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే మే 1వ తేదీ నుండి జిల్లా స్థాయి శిక్షణ వర్గాలను ప్రారంభించాలని నిర్ణయించామని, ఇందుకోసం ప్రతి జిల్లాకు ప్రత్యేకంగా ఒక ప్రభారీని నియమించినట్లు వెల్లడించారు. మే 5వ తేదీ లోపు అసెంబ్లీ యూనిట్ స్థాయి వరకు మిగిలిన అన్ని శిక్షణ కార్యక్రమాలను పూర్తి చేయాలని లక్ష ్యంగా పెట్టుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన నిలిచి రాజీలేని పోరాటం చేస్తుందని గౌతం రావు ప్రకటించారు. ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ వైఖరిపై మహిళల్లో తీవ్ర ఆగ్రహం ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా మహిళా సమ్మేళనాలు నిర్వహించి, మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు దిశగా ఉద్యమిస్తామని పిలుపునిచ్చారు.



ఉన్నత విద్యామండలి సెక్రెటరీ శ్రీరామ్ వెంకటేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, చిత్రంలో విద్యార్థి జెఎసి ఛైర్మన్ వేముల రామకృష్ణ తదితరులు

# ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్రను మానుకోవాలి

## మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** విద్యార్థుల ఫీజు రియింబర్స్‌మెంట్ పథకాన్ని పర్యవేక్షించాలని మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి హైకోర్టులో కౌంటర్ దాఖలు చేయాలన్నారు. శనివారం విద్యార్థి జెఏసి ఛైర్మన్ వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో శ్రీనివాస్‌గౌడ్ తదితరులు రాష్ట్ర ఉన్నత విద్యామండలి సెక్రెటరీ శ్రీరామ్ వెంకటేష్‌ను కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలపై ఆయనతో చర్చించిన అనంతరం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 12లక్షలు75 వేల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం తగదన్నారు. ఫీజుల భారం విద్యార్థులపై వెయ్యడం అన్యాయమని, రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో ఫీజుల బకాయిలు చెల్లించక పోవడంతో పలు కాలేజ్ యాజమాన్యాలు హైకోర్టుని ఆశ్రయించాయని, రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడం అన్యాయమన్నారు. వేముల రామకృష్ణ మాట్లా డుతూ పెండింగ్‌లోని ఫీజుల బకాయిలు చెల్లించాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్రను మానుకోవాలని డిమాండ్ చేశారు.

# వెండి జుమ్కీల చమక్కులు

భారతీయ ఆభరణాలలో వెండి జుమ్కీలు మహిళల అందాన్ని ప్రతిబింబించే శాశ్వత ఆభరణాలు. సంప్రదాయాన్ని ప్రేమించే వారికి, ఆధునిక శైలిని అనుసరించేవారికి ఒక అద్భుత ఎంపిక. పాశ్చాత్య దేశాల్లో భారతీయ జుమ్కాలపై ఆసక్తి ఇటీవలి కాలంలో ఎక్కువైంది. ముఖ్యంగా వెండి జుమ్కీలు (Silver Jhumkas) మహిళల అందాన్ని మరింత మెరుగు పరుస్తూ, సంప్రదాయం, ఆధునికతను సమన్వయం చేసే అద్భుతమైన ఆభరణాలు. ఇవి పాతకాలం నుండి ఇప్పటి వరకు ఫ్యాషన్‌లో ఎప్పటికీ వెలసిపోని ట్రెండ్‌గా కొనసాగుతున్నాయి.



వెండి ఒక పవిత్ర లోహం. ఆరోగ్యానికి కూడా మంచిదని ఆయుర్వేదం చెబుతుంది. వెండి జుమ్కీలు ధరించడం వల్ల చర్మానికి ఎలాంటి హానీ కలగదు, అందువల్ల అన్ని వయస్సుల మహిళలు వీటిని సులభంగా ధరించవచ్చు. వీటి మెరుపు సున్నితంగా ఉండి, ఎక్కువ ఆకర్షణీయంగా కనిపిస్తుంది.

వెండి జుమ్కీలు అనేక రకాల డిజైన్‌లలో లభిస్తాయి. సంప్రదాయ టెంపుల్ డిజైన్‌లు, ఆక్సిడైజ్డ్ స్టైల్, ట్రైబల్ మోటిఫ్‌లు, ముత్యాలతో అలంకరించిన జుమ్కీలు ఇలా ఎన్నో రూపాలలో ఇవి అందుబాటులో ఉంటాయి. ప్రతి డిజైన్ ఒక ప్రత్యేకతను కలిగి ఉండి, వివిధ సందర్భాలకు అనుకూలంగా ఉంటాయి.

### సాంప్రదాయం, ఆధునికతల మేలు కలయిక

పెళ్లిళ్లు, పండుగలు, పూజలు వంటి సంప్రదాయ వేడుకలలో వెండి జుమ్కీలు ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటాయి. అదే సమయంలో, ఇవి ఆధునిక దుస్తులతో కూడా అద్భుతంగా సరిపోతాయి. కుర్తీలు, చుడీదార్లు, శారీలు, లేదా వెస్ట్రన్ డ్రెస్సులు. ఏదైనా దుస్తులతో జత చేసినప్పటికీ ఇవి స్టైలిష్ లుక్‌ను అందిస్తాయి.

### తక్కువ ఖర్చు.. మన్నిక హెచ్చు

వెండి జుమ్కీలు తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండటం, దీర్ఘకాలం మన్నే గుణం, ఎప్పటికీ ఫ్యాషన్‌లో ఉండటం.. వంటి అనేక ప్రయోజనాలు కలిగి ఉంటాయి. ఇవి రోజువారీ ఉపయోగానికి కూడా అనువైనవి. ప్రతి మహిళ ఆభరణాల సేకరణలో తప్పక ఉండాల్సిన ఒక ప్రత్యేకమైన అలంకారం .

### మెలోనీ సెల్ఫీతో 'జుమ్కా'



ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఒక సెల్ఫీ ఇప్పుడు భారత సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. వెండి జుమ్కాలు (చాంద్ బాలీ తరహా) ధరించి ఆమె తీసుకున్న ఈ ఫొటో ఇంటర్నెట్లో తెగ వైరల్ అవుతోంది. ఈ ఫొటో చూసిన భారతీయ నెటిజన్లు ఆనందంతో స్పందిస్తూ, బాలీవుడ్ సినిమా 'రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహానీ'లోని 'వాట్ జుమ్కా' పాటను గుర్తుచేసుకుంటూ మీమ్స్, కామెంట్లతో హోరెత్తించారు. భారతీయుల దృష్టి మాత్రం ఆమె సందేశం కంటే ఎక్కువగా ఆమె ధరించిన జుమ్కాలపైనే నిలిచింది.



జార్జియా మెలోనీ జుమ్కాలు ధరించడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా ఆమె తన ఇన్స్టాగ్రామ్‌లో పవర్ సూట్స్తో జుమ్కాలు ధరించిన వీడియోలను పంచుకున్నారు. ఇది భారతీయ సంప్రదాయ ఆభరణాలపై ఆమెకున్న ఇష్టాన్ని తెలియజేస్తోంది.

గత నెలలో పారిస్ ఫ్యాషన్ వీక్‌లో ప్రముఖ బ్రాండ్ రాల్ఫ్ లారెన్, తమ కలెక్షన్‌లో భాగంగా జుమ్కా తరహా చెవిపోగులను ప్రదర్శించింది. అయితే, వెస్టర్న్ దుస్తులతో జుమ్కాలను ఎలా స్టైల్‌గా ధరించవచ్చో మెలోనీ తన సెల్ఫీతో చూపించారు. ఆఫీస్ వేర్ లేదా వెస్టర్న్ దుస్తులతో సంప్రదాయ ఆభరణాలను జత చేయడం ఇప్పుడు ఒక ట్రెండ్‌గా మారింది. షార్ప్ సిల్హౌట్ దుస్తులతో ఇలాంటి జుమ్కాలు ధరిస్తే ప్రత్యేక ఆకర్షణ వస్తుంది. గోల్డ్ జుమ్కాలు లేత రంగులు, ఆలివ్ గ్రీన్ వంటి వాటిపై, సిల్వర్ జుమ్కాలు నలుపు, నీలం వంటి ముదురు రంగులపై చక్కగా నప్పుతాయి.

పెళ్లిళ్లకు వాడే బరువైన జుమ్కాలను ఆఫీసులకు వేసుకోకపోవడమే మంచిదని ఫ్యాషన్ నిపుణులు సూచిస్తున్నారు.

# ఖర్జూరాలతో ఆరోగ్యం

ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన పండ్లలో ఖర్జూరాలు ఒకటి. ఇవి ప్రధానంగా ఎడారి ప్రాంతాల్లో పెరుగుతాయి. తీపి రుచితో పాటు అధిక పోషక విలువలు కలిగి ఉంటాయి. ఇప్పటి వేగవంతమైన జీవనశైలిలో మనం తినే ఆహారం పోషక విలువలు తగ్గిపోయాయి. ఈ సందర్భంలో ఖర్జూరాలు ఒక మంచి సహజ ఆహారంగా పనిచేస్తాయి.

మన ఆరోగ్యానికి అవసరమైన అనేక ముఖ్యమైన పోషకాలు ఇందులో సమృద్ధిగా లభిస్తాయి. ఖర్జూరాలు సహజంగా లభించే అత్యంత పోషక, ఔషధ గుణాలు కలిగిన పండ్లు. ఇవి మన ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. సరైన మోతాదులో ఖర్జూరాలను మన రోజు వారీ ఆహారంలో చేర్చుకుంటే శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండవచ్చు. ఇవి శరీరానికి శక్తిని ఇవ్వడమే కాకుండా, వివిధ శరీర క్రియలను సక్రమంగా నిర్వహించడానికి సహాయపడతాయి. ఖర్జూరాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఔషధ గుణాలు కలిగి ఉంటాయి. ఖర్జూరాల్లో ఐరన్ అధికంగా ఉండటం వల్ల రక్తహీనత (అనీమియా) సమస్యను తగ్గించడంలో సహాయ పడుతుంది.



వీటిలో పొటాషియం ఉండటం వల్ల రక్తపోటు నియంత్రణలో సహాయపడుతుంది. మాగ్నీషియం, కాల్షియం వంటి ఖనిజాలు ఎముకలకు బలం ఇస్తాయి. ఖర్జూరాలు గర్భిణీలకు శక్తిని ఇస్తాయి. ప్రసవ సమయాన్ని సులభతరం చేయడంలో సహాయపడుతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి.

ఖర్జూరాలు ఖర్జూర చెట్లపై పెరుగుతాయి. ఇవి చిన్నవిగా, పొడవుగా ఉండి తీపి రుచిని కలిగి ఉంటాయి. తాజా ఖర్జూరాలు (Fresh Dates), ఎండబెట్టిన ఖర్జూరాలు (Dry Dates) అనే రెండు రకాలుగా అందుబాటులో ఉంటాయి. సహజ చక్కెరలు ఉండటం వల్ల వెంటనే శక్తిని అందిస్తాయి. అలసట, బలహీనత ఉన్నప్పుడు ఉపయోగకరం. ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల మలబద్ధకం తగ్గుతుంది. జీర్ణక్రియ సక్రమంగా ఉంటుంది.

ఖర్జూరాల్లో ముఖ్యమైన పోషకాలు: సహజ చక్కెరలు (గ్లూకోజ్, ఫ్రక్టోజ్), ఫైబర్ (ఆహార తంతువు), ఐరన్ (లోహం), పొటాషియం, మాగ్నీషియం విటమిన్ B కాంప్లెక్‌లు లభిస్తాయి. ఖర్జూరాలు ప్రధానంగా మధ్య ప్రాచ్య దేశాలలో విస్తృతంగా పండిస్తారు. ఉదాహరణకు: సౌదీ అరేబియా, ఇరాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్; భారతదేశంలో రాజస్థాన్, గుజరాత్ వంటి ప్రాంతాల్లో ఖర్జూరాలను పండిస్తున్నారు.

రమజాన్ సమయంలో ఖర్జూరాల వినియోగం మరింత పెరుగుతుంది.

# బామ్మగారూ.. జాగ్రత్తండోయ్!

వృద్ధాప్యంలో చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పెద్ద ప్రమాదాలను నివారించవచ్చు. పట్టణంలో సీతమ్మ అనే వృద్ధ మహిళ (72). పిల్లలు అందరూ బయట పట్టణాల్లో ఉండేవారు, కాబట్టి ఆమె ఎక్కువ సమయం ఇంట్లో ఒంటరిగానే గడిపేది. సీతమ్మ చాలా జాగ్రత్తగా ఉండే వ్యక్తి. కానీ ఒకరోజు చిన్న తప్పిదం ఆమెకు పెద్ద పాఠం నేర్పింది.



ఒక ఉదయం, సీతమ్మ స్నానం చేయడానికి బాత్‌రూమ్‌లోకి వెళ్లింది. నేల కొంచెం తడిగా ఉండడంతో ఆమె జారి పడిపోయింది. అదృష్టవశాత్తూ పెద్ద గాయం ఏమీ కాలేదు, కానీ ఆమెకు భయం వేసింది. "ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకూడదు" అని ఆమె నిర్ణయించుకుంది. ఆ రోజు నుంచే సీతమ్మ కొన్ని మార్పులు చేసుకుంది:

మొదటిగా.. ఆమె బాత్ రూమ్ స్లిప్ కాకుండా ఉండే మ్యాట్ వేసుకుంది. తడి నేలపై నడిచేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని గుర్తు చేసుకుంది. రెండవది.. గోడలకు పట్టుకోడానికి గ్రాబ్ బార్స్ (పట్టీలు) అమర్చించింది. వాటిని పట్టుకుని నడవడం వల్ల ఆమెకు ధైర్యం వచ్చింది. మూడవది.. బాత్ రూమ్‌లో మంచి వెలుతురు ఉండేలా చూసుకుంది. చీకటిలో అడుగు జారే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆమెకు తెలుసు. నాలుగవది.. స్నానం చేసే సమయంలో తొందరపడకుండా, నెమ్మదిగా కదలాలని అలవాటు చేసుకుంది. ఐదవది.. ఎప్పుడైనా అవసరం అయితే సహాయం కోసం ఒక బెల్ లేదా ఫోన్ దగ్గర ఉంచుకుంది.

కొన్ని రోజుల తర్వాత ఆమె పొరుగింటి లక్ష్మమ్మతో మాట్లాడుతున్నప్పుడు. "మన వయసులో జాగ్రత్తలు చాలా ముఖ్యం. చిన్న జారిపడటం కూడా పెద్ద ప్రమాదానికి దారితీస్తుంది" అని చెప్పింది. ఆ మాటలు విన్న లక్ష్మమ్మ కూడా తన ఇంట్లో అలాంటి మార్పులు చేసుకుంది. ఒంటరిగా ఉన్నప్పుడు మరింత జాగ్రత్తగా ఉండేది

ఆ తర్వాత సీతమ్మ బాత్ రూమ్‌కి వెళ్లేటప్పుడు ధైర్యంగా, జాగ్రత్తగా ఉండేది. తన అనుభవం వల్ల ఇతరులకు కూడా అవగాహన కలిగించగలిగిందనే సంతోషం ఆమెకు కలిగింది.

# వేసవి చిట్కాలు

సాధారణ సమయాల్లో కంటే ఎండా కాలంలో పిల్లలకు, పెద్దలకు ఇలా.. ఏ వయస్సు వారికైనా దాహం అధికమవుతుంది. వేసవి పిల్లల దాహార్తి తీరాలంటే..



- కాచి చల్లార్చిన నీటిని బాటిల్స్‌లో పోసి చంటి పిల్లలకు తాగించండి.
- ఎండ అధికంగా వున్న సమయంలో కాస్త పంచదార, ఉప్పు కలిపిన నీళ్లు తాగించండి.
- కొన్ని ఖర్జూరం పండ్లను నీళ్లలో నానబెట్టి ఆ నీటిని తాగిస్తే దాహం తీరుతుంది.
- పిల్లలకు అప్పుడప్పుడు కొబ్బరినీళ్లు, పండ్లరసాలు, నిమ్మరసం తాగించడం మంచిది.
- పండ్లు తినగలిగిన నెలల పిల్లలకు పండ్లు తినిపించండి. తద్వారా వేసవి దాహం తీరుతుంది.
- బార్లీ గింజలను బాగా ఉడకబెట్టి ఆ నీళ్లలో పాలు, పంచదార వేసుకొని రోజూ రెండు పూటలా తాగితే వేడి ఎక్కువగా వున్నవారికి మంచి ఫలితాలుంటాయి.
- వడదెబ్బకు గురవకుండా వుండేందుకు పచ్చిమామిడి తొక్కలు నీటిలో మరిగించి, చల్లార్చి వడగట్టి పంచదార కలిపితీసుకుంటే వడదెబ్బ తగ్గుతుంది.

# చిన్నవయసులోనే క్రమశిక్షణతో పెంచాలి..

"బాలుడు నడవవలసిన త్రోవను వానికి నేర్పుము వాడు పెద్దవాడైనప్పుడు (వృద్ధుడైనప్పుడు) దాని నుండి తొలగిపోడు" (సామెతలు 22:6), "చిన్నబిడ్డలను నాయొద్దకు రానియ్యుడి, వారి నాటంకపరచవద్దు, దేవునిరాజ్యము ఈలాటివారిదే" (మార్కు 10:14). ప్రస్తుతం విద్యార్థులకు వేసవి సెలవులు ఆరంభం అయ్యాయి.

దీంతో అనేక చోట్ల విబిఎస్ (వెకేషన్ బైబిల్ స్కూల్) జరుగుతున్నాయి. పిల్లలు చిన్నవయసులోనే యేసుక్రీస్తును గురించి తెలుసుకోవాలి. అందుకే ప్రతి చర్చిలోనూ పిల్లలకోసం ప్రత్యేక "సండే స్కూల్ ఉంటుంది. పిల్లలు అక్కడ బైబిల్ కథలు, మిషనరీల కథలు వినడం, యాక్షన్ సాంగ్స్, బైబిల్ వాక్యాలను నేర్చుకోవడం వంటివన్నీ ఉంటాయి. ప్రస్తుతం విబిఎస్ గురించి ప్రత్యేకంగా చిన్నపిల్లల కోసం ఏర్పాటు చేసినవి. కాబట్టి పిల్లల్ని విబిఎస్కు తప్పనిసరిగా తల్లిదండ్రులు పంపాలి. దేవుడియందు భయభక్తులు, క్రమశిక్షణ గల జీవితం, నైతిక విలువలు వంటివెన్నో నేర్చుకునే అవకాశం ఉంటుంది.



పిల్లలు చిన్నవయసులో ఏదైతే నేర్చుకుంటారో పెద్దవారైనప్పుడు దాన్ని మర్చిపోరు. అందుకే బాలుడు (పిల్లలు) నడవాల్సిన మార్గంలో వారిని నేర్పించాలి. పెద్దవారైనప్పుడు ఎంత చెప్పినా వినిపించు కోరు. దేవుడు పిల్లల్ని ఎంతో ప్రేమిస్తున్నాడు. కాబట్టి ప్రతి పిల్లవారిపట్ల మనం శ్రద్ధకలిగి, పిల్లలకు దేవుడి వాక్యాన్ని బోధిస్తూ, వారు రక్షణ పొందేలా మనవంతు కృషి చేద్దాం.

– పి.వాణిపుష్ప

# ఫ్యామిలీ డ్రామా 'గోదారి గట్టుపైన'



సుమంత్ ప్రభాస్, సుభాష్ చంద్ర, రెడ్ పప్పర్ ప్రొడక్షన్స్ గోదారి గట్టుపైన ట్రైలర్ ఏప్రిల్ 27న రిలీజ్ యంగ్ హీరో సుమంత్ ప్రభాస్ రూరల్ లవ్, ఫ్యామిలీ డ్రామా గోదారి గట్టుపైన తో అలరించబోతున్నారు. సుభాష్ చంద్ర దర్శకత్వంలో రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ నిర్మించింది. నిధి ప్రదీప్ ఈ చిత్రంలో కథానాయికగా నటించగా, జగపతి బాబు కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే టీజర్, సాంగ్స్ అద్భుతమైన రెస్పాన్స్ తో సినిమా మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ రోజు మేకర్స్ ట్రైలర్ అప్డేట్ ఇచ్చారు. గోదారి గట్టుపైన ట్రైలర్ ఏప్రిల్ 27న లాంచ్ చేయనున్నారు. ట్రైలర్ అనౌన్స్మెంట్ పోస్టర్ లో సుమంత్ ప్రభాస్, నిధి ప్రదీప్ క్యూట్ రొమాంటిక్ వైబ్ తో కనిపించడం అందరినీ ఆకట్టుకుంది. ఈ చిత్రానికి నాగ వంశీ కృష్ణ మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీని సాయి సంతోష్, ప్రొడక్షన్ డిజైన్‌ను ప్రవాల్య, ఎడిటింగ్‌ను అనిల్ కుమార్ పి, సౌండ్ డిజైన్‌ను నాగార్జున తల్లపల్లి నిర్వహిస్తున్నారు. ఈ చిత్రం మే 8న వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది.

# 'కన్న' టీజర్ లాంచ్

మాధురి ప్రజెంట్స్, పాషనేట్ ఫిలిం మేకర్స్, సినిమాటిక్ విజువల్ స్టూడియో సంయుక్తంగా నిర్మిస్తున్న తాజా చిత్రం కన్న.



ఎస్ఎన్ రాజశేఖర్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న యూత్ ఫుల్ ఎంటర్టైనర్ చిత్రం కన్న టీజర్ లాంచ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హీరో చైతన్య రావు, హీరో కార్తిక్ శివన్, హీరోయిన్ గీతికా రథన్, మంజు వెంకట్, సినిమా యాక్టర్స్, టెక్నీషన్స్ తదితరులు పాల్గొన్నారు. చైతన్యరావు చేతులు మీదుగా విడుదలైన కన్న టీజర్ విడుదల అయింది. ఈ చిత్రాన్ని 2026లో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ టీజర్ లాంచ్ కార్యక్రమంలో హీరో కార్తీక్ శివన్, హీరోయిన్ గీతికా రథన్, కిట్టయ్య, రూపేష్, ప్రేమ్ కృష్ణ , సూరజ్, రామ్ పటాస్, వేణు, డైరెక్టర్ నాని కాసరగడ్డ, రవీంద్ర, వెంకీ, మురళి, బంటు, మంజు వెంకట్, దేవా, బృందావనం మూవీ టీమ్, మేకర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా యాక్టర్ వెంకీ మాట్లాడుతూ... ఇది చిన్న సినిమా కావచ్చు కానీ అందరు గుర్తు పెట్టుకునే సినిమా అవుతుంది అన్నారు. ఈ సినిమాలో అవకాశం ఇచ్చినందుకు డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు. హీరోయిన్ గీతికా రథన్ మాట్లాడుతూ..టీజర్ చుస్తే చిన్న సినిమాలా అనిపించడం లేదన్నారు. ఈ సినిమాలో తాను సత్య పాత్ర పోషించినట్లు చెప్పారు. ఈ మూవీ చూసిన తరువాత అందరూ తనను సత్య అని గుర్తుపెట్టుకుంటారు అని చెప్పారు. ఇంత మంచి అవకాశం ఇచ్చిన డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి కి థాంక్స్ చెప్పారు. అందరు సినిమాకు సపోర్ట్ చేయాలని కోరారు. హీరో కార్తిక్ శివన్ మాట్లాడుతూ.. పిలవగానే వచ్చిన హీరో చైతన్య రావుకు థాంక్స్ చెప్పారు. ప్రస్తుతం తనకు ఏ సినిమా బ్యాగ్రౌండ్ లేదన్నారు. ఇప్పటి వరకు తన వెన్నంటి నడిపిన తన తండ్రినే తనకు బ్యాగ్రౌండ్ అని చెప్పారు. అలాగే సినిమా చుసిన తరువాత ఈ మూవీ తనకు బ్యాగ్రౌండ్ అవుతుందని చెప్పారు. ఈ సినిమా అందరికి కనెక్ట్ అవుతుందని చెప్పారు. క్రికెట్, లవ్, ఎమోషనల్ స్టోరీ ఈ మూడు ఎమోషన్స్ ప్రధానంగా సినిమాలో చూపించినట్లు చెప్పారు. ఇక ఈ కన్న చిత్రం పరిశ్రమలో నిలిచిపోతుంది చెప్పారు.







# వాలా హౌస్‌ఫుల్ రన్ కావడం ఆనందం

## సక్సెస్ మీట్ లో సుప్రీం హీరో సాయి దుర్గతేజ్

వాలా థియేటర్స్ లో చూసి చాలా ఎంజాయ్ చేశాను. సినిమా ఇంకా పెద్ద విజయాన్ని సాధిస్తుంది: హీరో నిఖిల్ సిద్ధార్థ్ కేరళ బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన విజయాన్ని నమోదు చేసిన మలయాళ సంచలనం ఖివాలా ఖి ఇప్పుడు తెలుగులోనూ యూనానిమస్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. సావిన్ శీతి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో హాషీర్ బీ, అలన్ బిన్ సిరాజ్, అజిన్ జాయ్, వినాయక్ జు వంటి యువ నటీనటులు ఆకట్టుకున్నారు. సాహు గారపాటి తన ఖిషైన్ స్క్రీన్స్ఖి బ్యానర్‌పై, విపిన్ దాస్, హారిస్ దేశం, శి.తీ. అనిష్, ఆదర్శ్ నారాయణ్, ఐకాన్ స్టూడియోస్‌తో కలిసి నిర్మించిన ఖివాలా 2ఖి తెలుగులో ఈ నెల 24న థియేటర్లలో విడుదలై అద్భుతమైన విజయాన్ని సాధించి సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ యూనానిమస్ బ్లాక్ బస్టర్ సక్సెస్ మీట్ లో నిర్వహించారు. ఈ వేడుకకు సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్, హీరో నిఖిల్ సిద్ధార్థ్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. సక్సెస్ మీట్ లో సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ మాట్లాడుతూ: అందరికీ నమస్కారం. ˇవాలా2˛ టీమ్ అందరికీ అభినందనలు. ఈ సినిమా వర్డ్ ఆఫ్ మౌత్‌తో పికప్ అయింది. షోలు హౌస్‌ఫుల్ అవుతున్నాయి. ఇలాగే అన్ని షోలు ఫుల్ కావాలని కోరుకుంటున్నాను. తెలుగు ప్రేక్షకులకు చాలా మంచి మనసుంది. అన్ని సినిమాలు చూస్తారు, ప్రోత్సహిస్తారు. మంచి సినిమాకి ఎలాంటి సరిహద్దులు ఉండవు. మంచి సినిమాను అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. సాహు గారు ఈ సినిమాతో అద్భుతమైన విజయాన్ని అందుకున్నారు. మీ అందరి సపోర్ట్ తో తెలుగులో కూడా అదే స్థాయిలో విజయం సాధించాలని కోరుకుంటున్నాను. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. నిఖిల్ త్వరలో ˇస్వయంభూతో వస్తున్నారు. ఆయనకు కూడా ఆల్ ది వెరీ బెస్ట్. నిఖిల్ సిద్ధార్థ్ మాట్లాడుతూ: అందరికీ నమస్కారం. నేను ఈ సినిమా థియేటర్‌లో చూసాను. ప్రతి క్యారెక్టర్‌ను చూసి చాలా ఎంజాయ్ చేశాను. థియేటర్‌కు వెళ్లినప్పుడు.. మెల్లగా థియేటర్ మొత్తం హౌస్‌ఫుల్ అయింది. ఇది పెద్ద సక్సెస్. ఒక ప్రేక్షకుడిని థియేటర్‌కు తీసుకురావడం అంత ఈజీ కాదు. రెండు తెలుగు రాష్ట్రాల్లో చాలా చోట్ల హౌస్‌ఫుల్స్ పడుతున్నాయి. నేను కడుపుబ్బ నవ్వుకున్నాను. కొన్ని కామెడీ బ్లాక్స్ అదిరిపోయాయి. ప్రతి క్యారెక్టర్ చాలా సహజంగా కనిపించింది. హ్యాపీడేస్ మలయాళంలో మంచి ఆదరణ పొందింది. అక్కడకి వెళ్ళినపుడు ఆడియన్స్ నుంచి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. అది మంచి జకాలేజ్ స్టోరీ. వాలా కూడా కాలేజ్ బ్యాక్ డ్రాప్ లో వచ్చి ఆదరణ పొందడం ఆనందంగా వుంది. మలయాళంలో పెద్ద హిట్. తెలుగులో కూడా అదే స్థాయిలో ఆడాలని కోరుకుంటున్నాను.

# 'మందాడి' శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు..

సుహాస్, సూరి ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం మండాడ్డి. ఇప్పటికే ఫస్ట్ లుక్ పోస్టర్లు, టైటిల్ పోస్టర్లతో అందరిలోనూ ఇంట్రెస్ట్ క్రియేట్ చేసింది. ఈ సినిమా అంతా కూడా తీరప్రాంతం, మత్స్యకారుల నేపథ్యంలో సాగుతుంది. ఇక ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాని ఎల్రెడ్ కుమార్ సమర్పణలో ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ నిర్మిస్తోంది. మదిమారన్ పుగళేంది తెరకెక్కిస్తున్న ఈ మూవీకి సంబంధించిన షూటింగ్ పూర్తయింది. ఎంతో సుదీర్ఘమైన, సవాలుతో కూడిన షెడ్యూల్‌తో సినిమా షూటింగ్ పూర్తయిందని మేకర్స్ తెలిపారు. ప్రతీదీ రియలిస్టిక్‌గా ఉండాలన్న ఉద్దేశంలో రియల్ లొకేషన్స్‌లో ఎంతో శ్రమించి షూటింగ్ చేశారు. ఉత్కంఠభరితమైన యాక్షన్ సన్నివేశాలు, ఎమోషనల్ సీన్స్, ఒళ్లుగగుర్పొడిచే సెయిల్‌బోట్ రేస్ సన్నివేశాలు ఇలా ఎన్నెన్నో ఈ చిత్రంలో ఉన్నాయి. ఇప్పుడు షూటింగ్ కంప్లీట్ అవ్వడంతో పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్ని ప్రారంభించారు. సూరి, సుహాస్‌లు పాత్రలకు తగ్గట్టుగా తమ శరీరాకృతిని, లుక్స్‌ను మార్చుకున్న సంగతి తెలిసిందే. ఇక ఈ మూవీతో సుహాస్ కోలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతోన్నారు. ఇందులో సుహాస్ ఓ డిఫరెంట్ పాత్రను పోషించారు. ఇక ఈ ప్రాజెక్ట్ కోసం సుహాస్ ఏకంగా వంద రోజుల్ని కేటాయించారు.





# హీరో పుట్టినరోజున చిత్ర కాన్సెప్ట్ పోస్టర్ విడుదల

భజరంగి క్రియేషన్స్, ఆర్ ఆర్ క్రియేటివ్ క్రియేషన్స్ సంయుక్తంగా పాపిరెడ్డి కాలవపల్లి, రామిరెడ్డి అల్లూరి నిర్మాతలుగా రాయలసీమ కడప బ్యాక్ డ్రాప్ లో జరిగిన సరికొత్త ప్రేమ కథతో నూతన చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఏపీ04 రామాపురం సినిమాతో ప్రేక్షకుల మన్నన పొందిన దర్శకుడు యు హేమారెడ్డి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తూ కేశవ కాలవపల్లి అనే కొత్త హీరోని పరిచయం చేస్తున్నారు. ఈ సినిమాకి వినోద్ వైలా సంగీతం అందిస్తున్నారు. హీరో పుట్టినరోజు సందర్భంగా సినిమా కాన్సెప్ట్ పోస్టర్ను మూవీ టీం విడుదల చేసింది. ఇతర నటీనటులు,

సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే తెలియజేస్తామని జూన్ మొదటి వారం నుంచి షూటింగ్ మొదలవుతుందని మూవీ టీం పత్రికా ముఖంగా తెలియజేసింది.

# పూరి జగన్నాథ్ స్లమ్ డాగ్ స్పెషల్ ఫిల్మ్

సినీ పరిశ్రమలో 26 ఏళ్లు పూర్తి చేసుకున్న డైరెక్టర్ పూరి జగన్నాథ్ స్లమ్ డాగ్ స్పెషల్ ఫిల్మ్ గా గుర్తుండిపోతుందని ప్రశంసల వర్షం కురిపించిన విజయ్ సేతుపతి ఫుల్ స్వింగ్ లో జరుగుతున్న పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ రిలీజ్ కు రెడీ డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, వెర్సటైల్ స్టార్ విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా యాక్షన్ థ్రిల్లర్ స్లమ్ డాగ్ షూటింగ్ పూర్తైంది. ప్రస్తుతం అన్ని భాషల్లో పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. 33 టెంపుల్ రోడ్ అనే గ్రిప్పింగ్ ట్యాగ్‌లైన్‌తో ఈ చిత్రం టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌తో మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రాన్ని పూరి కనెక్ట్స్ బ్యానర్ పై పూరి జగన్నాథ్, చార్మీ కౌర్, జెబి మోహన్ పిక్చర్స్ జెబి నారాయణరావు కొండ్రోల్లాతో కలిసి నిర్మిస్తున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ బద్రీ సినిమాతో దర్శకుడిగా పరిచయమైన పూరి జగన్నాథ్, ఆ సినిమా విడుదలై 26 ఏళ్లు పూర్తిచేసుకున్నారు. ఈ సందర్భంగా విజయ్ సేతుపతి తన దర్శకుడిని ప్రశంసిస్తూ సోషల్ మీడియాలో స్పెషల్ పోస్ట్ షేర్ చేశారు.



